విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

సోమవారం 22, జనవరి 2024 4 పేజీలు



కోడి కత్తి శీను తల్లిని పరామర్శించిన మయూరి కంసాని

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :తన కొడుకు కేసు లో జగన్ మోహన్ రెడ్డి సాక్ష్యం చెప్పాలని డిమాండ్ చేస్తూ విజయ వాడలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న కోడి కత్తి శ్రీను తల్లి సావిత్రమ్మ ను పోలీసులు దీక్షను భగ్నం చేసి విజయవాడ లోని ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. హాస్పిటల్‌లో సావిత్రమ్మను పరామర్శించి సంఘీభావం తెలిపి వచ్చిన కందుకూరు పట్టణ తెలుగు మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ మయూరి కంసాని మాట్లాడుతూ మన ప్రజా స్వామ్య దేశంలో హోదా లను బట్టి కాకుండా చట్టాలు న్యాయాలు ప్రజలందరికి సమానమే అని తెలిపారు. భారత దేశంలోనే 5సంవత్సరాలు జ్యుడి షయల్ రిమాండ్ అనుభవిస్తున్న ఏకైక వ్యక్తి కోడి కత్తి శ్రీను అని, అతను నిజంగా తప్పు చేసి ఉంటే జగన్ మోహన్ రెడ్డి కోర్టు కి వచ్చి సాక్ష్యం చెప్పి అతనికి శిక్ష పడేటట్లు చేస్తే ఎవరికీ

2

రాష్ట్రాన్ని జగన్..కృష్ణపట్నం పోర్టును కాకాణి అమ్మేస్తారు

టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శ

విశాలాంధ్ర-ముత్తుకూరు : వచ్చే ఎన్నికల్లో ప్రజలు పొరపాటున వైసిపికి ఓటు వేస్తే రాష్ట్రాన్ని వైయస్ జగన్మోహన్ రెడ్డి అమ్మేస్తాడని, కృష్ణపట్నం పోర్టు ను కాకాని గోవర్ధన్ రెడ్డి అమ్మేస్తాడని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం మండల కేంద్రంలో జరిగిన సభలో బిజెపి, వైసిపి నుండి పలువురు సోమిరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. బ్రహ్మ దేవం నుండి ముత్తుకూరులోని సభ వేదిక వరకు బైక్ ర్యాలీ నిర్వహించగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బైక్ వరకు సభా వేదిక వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దుర్మార్గమైన పాలన సాగుతుందని, ఈ పాలనను అంతమొందించాలంటే వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన బలపరిచిన అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని ఆయన కోరారు. వైసిపి పాలనలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు చేస్తున్న ఆగడాలు కారణంగా బలైన వివిధ పార్టీల వారు, అధికార పార్టీ నాయకులు కార్య కర్తలు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారన్నారు. ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ ప్రాజెక్టును ప్రైవేటీ కరించేందుకు అధికార పార్టీ ప్రయత్నాలు చేయగా

2

టీడీపీ అధికారంలోకి రాగానే పెండింగ్ పనులు పూర్తి : నారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ప్రజాభీష్టం మేరకు నెల్లూరును అగ్రస్థానంలో నిలిపేలా అభివృద్ధిచేయడమేఅజెండాగా టీడీపీ పక్కా ప్రణాళికలతో ఉందని మాజీ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. ఆదివారం నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 9వ డివిజన్ కుసుమ హరిజనవాడలో బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ, మహాశక్తి కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితోకలిసి ఆయనపర్యటించారు. అడుగడుగునా నారాయణకు ప్రజలు హారతులు పట్టారు. డివిజన్‌లోని ప్రతి ఇంటికి వెళ్లిన ఆయన టీడీపీ ప్రభుత్వ లక్ష్యాన్ని ప్రజలకు వివరించారు. మినీ మేనిఫెస్టో, మహాశక్తి పథకాలను తెలియజేశారు. ప్రజాధరణతో రానున్న టీడీపీ ప్రభుత్వంలో ప్రజాసంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేస్తామని నారాయణ హామీ ఇచ్చారు. నేను మాటలు చెప్పడం లేదని గతంలో అభివృద్ధి చేశానని, మళ్లీ అవకాశం ఇస్తే మిగిలిపోయిన పనులన్నీ పూర్తి చేసితాను పుట్టిన సింహపురికి తనవంతు సేవ చేసేందుకుఅవకాశంకల్పించాలని నారాయణ కోరారు.బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని చెప్పారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి మాకు ఇప్పటికీ కనిపిస్తుందని ప్రజలే చెబుతున్నారన్నారు. గతంలో మీరు మంత్రిగా ఏ విధంగా సంక్షేమ పనులను పరుగులు తీయించారో మాకు తెలుసంటున్నారని,ఈసారి ఖచ్చితంగామీకేమద్దతుగా నిలుస్తామని ప్రజలే చెబుతున్నారని చెప్పారు. మేము ఓటు అడిగే లోపే ప్రజలే టీడీపీకి మద్దతు పలుకుతామని భరోసా ఇస్తున్నారని తెలిపారు. నెల్లూరులో దుమ్ములేని నెల్లూరు సిటీని చేసేందుకు సిమెంట్‌రోడ్లను రూపు కల్పన చేశామన్నారు. అండర్‌గ్రైండ్ డ్రైనేజి పనులు 90 శాతం మేర చేపట్టామని,మిగిలిన10 శాతం పనులు ఎన్నికలు రావడంతో ఆగిపోయాయని చెప్పారు. నెల్లూరుకు స్వచ్ఛమైన తాగునీటిని అందజేయాలని సంగం బ్యారేజి నుంచి పైపు లైన్ ఏర్పాటుచేయించిఇంటింటికి కొళాయి కనెక్షన్‌ఇచ్చామని అయితే ప్రస్తుతం ఉన్న ప్రభుత్వలోపంతోఅది సక్రమంగా అమలుకావడం లేదన్నారు. తన పర్యటనలో భాగంగా పేదల కష్టాలను కళ్లారా చూస్తున్నానని, ఆదిశగా పరిష్కారమార్గం కూడా రూపుదిద్దుతున్నామని చెప్పారు. యువత అభ్యున్నతి కోసం ప్రత్యేక ప్రణాళికతో రానున్నటీడీపీ ప్రభుత్వంలోచర్యలుచేపడుతామన్నారు. పేదలకు ప్రభుత్వం తరపున సపోర్ట్ చేయాల్సి ఉందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్న చంద్రబాబు పాలనలో యువతను అన్ని విధాలా ఆదుకునేందుకు విరివిగారుణాలు ఇవ్వడంతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలియజేశారు. టెక్నాలజీని డెవలప్‌మెంట్చేయడమే చంద్రబాబు లక్ష్యమని చెప్పారు టీడీపీ

2

కార్మిక -కర్షక మైత్రి లెనిన్..సిపిఐ సీనియర్ నేత వి.రామరాజు నివాళి

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : వి.ఐ లెనిన్ వందవ శత వర్ధంతి సందర్భంగా ఆదివారం సంతపేటలోని సి.పి.ఐ నగర సమితి కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు వి.రామరాజు మాట్లాడుతూ కార్మికవర్గ విముక్తి పోరాటం ఉత్పత్తి చేసిన సిద్ధాంత వేత్తల్లో లెనిన్ మార్క్సుకు సరిసమానమైన వ్యక్తి అన్నారు. వర్గచైతన్యం, చరిత్ర పైనా అధ్యయనం కార్మికవర్గ విముక్తి పోరాటం ఉత్పత్తి చేసిన సిద్ధాంత వేత్తల్లో లెనిన్ మార్క్సుకు సరి సమానమైన వ్యక్తి అని పేర్కొన్నారు. గొప్ప మేధావి లెనిన్ శత వర్ధంతిని నేడు మనం జరుపు కుం టున్నామో అది సిద్ధాంతం, ఆచరణల,అలాగే ఉద్య మాలు, నిర్మాణం ప్రత్యేక కలయిక అన్నారు. మొట్ట మొదటి సోషలిస్టు విప్లవానికి నాయ కత్వం వహించడం ఆయన సాధించిన అతి పెద్ద విజ యం. అన్ని ప్రతికూల పరిస్థితుల్లో దాన్ని కాపాడు కోవడానికి అవసరమైన కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం చేయడం ఆయన ప్రత్యేకత. మార్క్సిజానికి ఆయన చేసిన ప్రభావవంతమైన సైద్ధాం తిక సహకారాల్లో ఒక ముఖ్యమైనది సోషలిస్టు విప్ల వానికి కార్మిక కర్షక మైత్రికి సంబంధించినది. విష యాన్ని ఆయన సైద్ధాంతికంగా ప్రతిపాదించడమే కాదు, రష్యాలో జరిగిన అక్టోబర్ విప్లవంలో దాన్ని ఆచరణలో పెట్టాడు. సోషలిస్టు వ్యవస్థ నిర్మాణంలో దాన్ని అంత ర్భాగమే చేశాడు లెనిన్ .26 ఏండ్ల పిన్న వయసులో "రష్యాలో పెట్టుబడిదారీ విధాన అభివృద్ధి" అనే గ్రంథం 1896లో లెనిన్ రాశారు. దాన్లో కార్మికవర్గ, రైతాంగ విప్లవకర శక్తిపై ఆయన వివరించారు. "కార్మిక వర్గ పార్టీ, రైతాంగం" అనే వ్యాసం 1901లోనే ఆయన చెప్పారు. "కార్మికవర్గ పోరాటాల విప్లవ లక్ష్యం కోట్లాది రైతాంగంలో విప్లవ చైతన్యాన్ని రేకెత్తించకుండా సాధ్యం కాదని పేర్కొన్నారు. ఇది సాధ్యం కాదని ఏ ఒక్కరూ చెప్పకండి! మనకు తెలియకుండానే, మన ప్రమేయం లేకుండానే వేలాది పద్ధతుల్లో ఇది జరిగి పోతూనే ఉంది. 1903లో "గ్రామీణ పేదల కొరకు" అనే గ్రంథం లో ఈ ఆలోచనను మరింత విస్తృత పరిచారని అన్నారు. ఇలాంటి గొప్ప మేధావిని మనమందరం స్మరించుకుంటూ స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర నాయకులు వాటంబేటి నాగేంద్ర, పి.లీలా మోహన్,కె.స్టాలిన్, ఎన్.హరయ్య, టి.సుబ్రమణ్యం, ఏ.ఐ.టి.యు.సి జిల్లా అధ్యక్షులు పి.జిలానీ ఖాన్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి షేక్. ముక్తియార్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రాక్షస పాలన నుంచి ప్రజలను కాపాడటమే లక్ష్యం

జనసేన నేత బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఉద్ఘాటన

విశాలాంధ్ర-మనుబోలు: రాక్షస పాల నుంచి రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజలను యువత భవిష్యత్తును కాపాడడం లక్ష్యంగా యాత్ర కొనసాగుతుందని సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో చేపట్టిన జనసేన విజయ యాత్ర ఆరవ రోజు ఆదివారం మనుబోలు మండలంలో కొనసాగుతుందన్నారు. సర్వేపల్లి నియోజక వర్గంలోని తోటపల్లి గూడూరు, ముత్తుకూరు, వెంకటాచలం మూడు మండలాల్లో పూర్తి చేసుకున్న విజయయాత్ర అలాగే మనుబోలు మండలంలోని కొలనుకుదురు, కట్టుపల్లి, బద్వేలు, వెంకన్నపాలెం మీదుగా త్రీకోటేశ్వర స్వామి శివాలయానికి చేరుకుందన్నారు. సురేష్ నాయుడు మాటాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో జనసేన, తెలుగు దేశం పార్టీల తరుపున పోటీ చేసే ఉమ్మడి అభ్యర్థి అఖండ మెజార్టీతో గెలుపొందాలని, సర్వేపల్లి నియోజక వర్గంలోని పుణ్యక్షేత్రాల్లో ప్రత్యేక పూజలు చేస్తున్నామని,ఆ భగవంతుని ఆశీస్సులు తప్పక ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఈ యొక్క విజయ యాత్ర కొనసాగిస్తున్నామన్నారు. రాక్షస ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాల ఎనిమిది నెలలు అవుతుంటే ఇప్పటివరకు ఎక్కడ కూడా పూర్తిస్థాయిలో అభివృద్ధి గాని, పంచాయతీలో నిధులు గాని, పంచాయతీల అభివృద్ధి గానీ జరిగిన పరిస్థితులు లేవు. సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు ఇప్పటికైనా కళ్ళు తెరిచి రెండుసార్లు శాసనసభ్యుడిగా గెలిచి మంత్రిగా సర్వేపల్లి నియోజకవర్గాన్ని ఏం ఉద్ధరించలేదు. సర్వేపల్లి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి శూన్యం. సర్వేపల్లి నియోజకవర్గం పారిశ్రామికంగా, ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే స్థానికంగా ఉన్న పరిశ్రమల్లో సర్వేపల్లి నియోజకవర్గంలో ఉన్న యువతలో ఎంతమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారో సమాధానం చెప్పాలన్నారు. రాబోయే ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం పార్టీలు కలిసి ప్రజా ప్రభుత్వ స్థాపనలో భాగంగా సర్వేపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళ గుమినేని వాణి భవాని స్థానికులు సుధాకర్ ,సుబ్రమణ్యం, వెంకటాచల మండల కార్యదర్శి శ్రీహరి, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం ,అశోక్, వెంకటేష్, సుమన్ ,శ్రీనయ్య ,మురళి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అధికారంలోకి రాగానే పెండింగ్ పనులు పూర్తి : నారాయణ

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లా దుతూవిమర్శలకు దూరంగా అభివృద్ధికిదగ్గరగాపయనించే వ్యక్తి పొంగూరు నారాయణ అన్నారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీలో భాగంగా ఆయా డివిజన్లలో పర్యటిస్తున్న క్రమంలో నారాయణకు ప్రజల నుంచి వస్తున్న స్పందన అనూహ్యంగా ఉందన్నారు. అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత నారాయణకే టీ డీపీకే దక్కుతుందని తెలిపారు. టీడీపీ ప్రభుత్వహయాంలో నిర్మించిన ఇళ్లుఇచ్చేందుకు వెనుకడుగు వేశారని ఎందుకంటే నారాయణకు పేరువస్తుందని భయపడ్డారని ఎద్దేవాచేశారు. నెల్లూరులో నారాయణ ఆధ్వర్యంలో రోడ్లతో పాటు అభివృద్ధి పనులు చేపట్టడంతో స్థలాల ధరలు విశేషంగా పెరిగాయని చెప్పారు. నారాయణ ఎప్పుడు ప్రజల్లోనే ఉన్నారన్నారు. ఆయన్ను అడ్డుకునేందుకు అక్రమ కేసులుపెట్టి బయటకు రానీయకుండా చేసిరాలేదనడం సిగ్గుచేటని తెలిపారు. గతంలో డయేరియా వచ్చినప్పుడు టీడీపీ ఆధ్వర్యంలో సహాయక చర్యలు చేపట్టామన్నారు. అప్పుడు తాగునీటిని సరఫరా చేయించామని చెప్పారు. డయేరియా వల్ల ఆరుగురు చనిపోతే ఎమ్మెల్యే అనిల్ ఎక్కడకు వెళ్లారని ప్రశ్నించారు. నెల్లూరును అభివృద్ధిని అగ్రస్థానంలో నారాయణ ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, నారాయణ విద్యాసంస్థల జీయం విజయభాస్కర్ రెడ్డి, 9వ ఇంచార్జ్ కువ్వరపుబాలాజీ, పాలూరు వెంకటేశ్వర్లు,రామిగిరిసుబ్బు,కువ్వరాపు నాగేశ్వరరావు, సురేష్, బూత్ కన్వీనర్ శ్రీహరి, రవి,మహిళ టీం మంగమ్మ, సుబ్బలక్ష్మి, విజయ... టిడిపి మహిళా ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

కోడి కత్తి శీను తల్లిని పరామర్శించిన మయూరి కంసాని

(మొదటి పేజీ తరువాయి)

ఇబ్బంది ఉండదని భారత దేశంలో అత్యుత్తమ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఈ కేసు లో ఎటువంటి కుట్ర కోణం లేదని తేల్చి చెప్పిన ఇంకా లోతుగా అధ్యయనం చెయ్యాలని పిటిషన్ ల మీద పిటిషన్ లు వేస్తూ కాలయాపన చేస్తూ తన రాజకీయ కుట్ర తో ఒక దళిత బిడ్డ ను బలిపీఠం ఎక్కిస్తున్నాడని ఆమె ఘాటుగా విమర్శించింది. పెళ్లిళ్లు పేరంటాలకు తిరగడానికి సమయం ఉంటుంది కానీ కోర్టుకి వచ్చి సాక్ష్యం చెప్పడానికి 5సంవత్సరాల నుండి సమయం దొరకలేదంటే చట్టాలు న్యాయాలా మీద జగన్ మోహన్ రెడ్డి కి ఎంత గౌరవం ఉందో అర్థం చేసుకోవాలని ఆమె తెలిపారు.73సంవత్సరాల వయసులో కూడా ఆమరణ నిరాహార దీక్ష కు పూనుకున్నారంటే ఆ తల్లి గర్భ శోకాన్ని అర్థం చేసుకోవాలని, జగన్ మోహన్ రెడ్డి కోర్టుకి వచ్చి సాక్ష్యం చెప్పితే తన రాజకీయ కుట్ర కుతంత్రాలు బయట పడతాయని భయపడుతున్నట్లు ఆమె విమర్శించారు.

పరిపాలనలో సంస్కరణలు తెచ్చిన ఘనత జగనన్నదే : ఎమ్మెల్యే మేకపాటి

విశాలాంధ్ర-ఆత్మకూరు : రాష్ట్రంలో గ్రామ స్థాయిలోనే ప్రజలందరికి సేవలందించి పరిపాలనలో సంస్కరణలు తెచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదేనని, 18 నెలల క్రితం జరిగిన ఉప ఎన్నికల సందర్భంగా ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామిని నెలబెట్టుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని, ఎన్నో దశాబ్దాలుగా గండ్లవీడు, వెన్నవాడ తదితర గ్రామాల ప్రజలు కోరుతున్న రామస్వామిపల్లి-నల్లగొండ్ల వరకు రోడ్డు నిర్మాణం, బొగ్గేరుపై కాజ్ వే నిర్మాణాలకు శంఖుస్థాపన చేయడం ఎంతో శుభపరిణామమని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆదివారం గండ్లవీడు గ్రామంలో రూ.9.33 కోట్ల వ్యయంతో రామస్వామిపల్లి-నల్లగొండ్ల వరకు రోడ్డు నిర్మాణానికి, బొగ్గేరుపై కాజ్ వే నిర్మాణానికి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నియోజకవర్గంలోని నాయకులు, ప్రజాప్రతినిధులతో కలసి ఆయన శంఖుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి నాయకులు కొల్లి దొరస్వామినాయుడు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. స్థానిక దేవాలయంలో ఎమ్మెల్యే మేకపాటి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శంఖుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యేమేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు ఉప ఎన్నికల సమయంలో ఈ ప్రాంతానికి ప్రచారానికి వచ్చిన సమయంలో ఇక్కడి ప్రజలు తనను కోరిన ఒకేఒక్క కోరిక ఆత్మకూరు మండలాన్ని కలుపుతూ రోడ్డు నిర్మాణామేనని, ఆ సమయంలోనే తాను ప్రజలందరికి ఒకటే తెలిపానని, తప్పక మీకు ఇచ్చిన మాట నెరువేరుస్తానని తెలిపానన్నారు. మీ అందరి ఆశీర్వాదంతో 82 వేల ఓట్ల మెజారిటితో విజయం సాధించిన అనంతరం ఈ గ్రామానికి ఇచ్చిన హామిని నెరవేర్చేందుకు ఈ గ్రామానికి చెందిన నాయకులు సమిష్టిగా కృషి చేశారని, వారిందరిని గ్రామస్తులు అభినందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందడంతో నాడు నేడు ద్వారా విద్యార్థుల చదువులు అభివృద్ధిలోకి రావడం, సచివాలయ వాలంటీర్ల వ్యవస్థల ద్వారా గడప దాటకుండానే వారి ఇంటికి సంక్షేమం అందుతుందని, ఇలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిందని గుర్తు చేశారు. గతంలో అధికారంలో ఉన్న ప్రతిపక్ష పార్టీ ఒకే ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలు సాగించారని, అమరావతిలో మౌళిక సదుపాయాలు కల్పనకు రూ.5లక్షల కోట్లు అవసరమన్నారని అన్నారు. పడకండ్ల పంచాయతీలో చుక్కల భూముల సమస్య పరిష్కారం కావడంతో 60 మంది రైతులకు చెందిన 372 ఎకరాల సమస్యలు పరిష్కరించగలిగామని, అంతేకాక సర్వీస్ ఇనాం ద్వారా 45 మందికి 58 ఎకరాలు, సాదాబైనామా కింద 92 మంది, అసైన్ మెంట్ పట్టాల ద్వారా 4, నోషనల్ ఖాతాల సమస్యలనుపరిష్కరించడం ద్వారా 14 మంది రైతులకు రెవెన్యూ పరంగా సమస్యలు పరిష్కారమైనట్లు వివరించారు. పడకండ్ల పంచాయతీలో అవసరమైనంత మేర అభివృద్ధి పనులను గ్రామ నాయకులు కోరిన విధంగా మంజూరు చేయడంతో ప్రతి వీధిలో సిమెంటు రోడ్ల నిర్మాణాలు జరిగాయని, ఒక దేవాలయం, ఎస్టీ కాలనీలో రోడ్డు మాత్రమే మిగిలి ఉందని, అది కూడా పూర్తి చేయనున్నట్లు వివరించారు. ప్రతి కుటుంబ సంక్షేమం అభివృద్ధి కోసం శ్రమిస్తున్న మా జగనన్న ప్రభుత్వాన్ని మీరందరూ కళ్లారా చూశారని, గతంలో మాదిరిగా పచ్చకండువా కప్పుకున్న వారికి మాత్రమే పించన్లు, అభివృద్ధి పనులు అంటూ మన ప్రభుత్వంలో లేవన్నారు. అనంతరం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిని స్థానిక నాయకులు గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి, జడ్పీటీసీ పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, రూరల్ మంఢల కన్వీనర్ చిట్టమూరు జితేంద్రనాగ్ రెడ్డి, సొసైటి చైర్మన్ సానా వేణుగోపాల్ రెడ్డి, దాడి శ్రీనివాసులు, శ్రీనివాసులరెడ్డి, పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కెవి శ్రావణ్ కుమార్, సోమల మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని జగన్..కృష్ణపట్నం పోర్టును కాకాణి అమ్మేస్తారు

(మొదటి పేజీ తరువాయి)

తాము అడ్డుకోవడంతో ప్రైవేటీకరణ ఆగిపోయింది అన్నారు. కృష్ణపట్నం పోర్టు 2039 వరకు ప్రైవేటీకరణ లో ఉంటుందని అగ్రిమెంట్ పూర్తయ్యాక ప్రభుత్వ పరం అవుతుందన్నారు. అయితే మంత్రి, స్థానిక పార్టీ నాయకులు కృష్ణపట్నం పోర్టులో జరుగుతున్న వ్యాపార లావాదేవీలలో పర్సెంటేజీలు ఇవ్వలేక కంటైనర్ వ్యాపారం పక్కన ఉన్న చెన్నై రాష్ట్రానికి తరలిపోతుందన్నారు. కంటైనర్ పోర్టు లేనందున కేవలం డస్ట్ కార్గో మాత్రమే ఈ పోర్టులో ఉంటుందన్నారు. కంటైనర్ పోర్టు వెళ్తున్న అనేకమంది తమ ఉపాధి అవకాశాలు కోల్పోతారని, అలాగే కోర్టుకు భూములు ఇచ్చిన వారికి కూడా నష్టం వాటిల్లి ప్రమాదం ఉందన్నారు. దుమ్ము ధూళి తో కూడిన స్థానికులు ఇబ్బందులు పడి ప్రమాదం ఉందన్నారు. దుమ్ము స్థానికులకు డబ్బులు మంత్రి కా అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నా ఎస్సీలు, నా బీసీలు అంటున్న వైసీపీ నాయకులు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బీసీలు ఎస్సీలు కనిపించకపోవడం విచారకరమన్నారు. రాష్ట్రంలో ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులు గెలిపించితే బాబు షిరిడి భవిష్యత్తు గ్యారెంటీ కింద ఇప్పటికే ప్రకటించిన ఆరు సంక్షేమ పథకాలను కాకుండా, మరిన్ని సంక్షేమ పథకాలను కూడా రాష్ట్రంలో ప్రవేశపెడతామని ఆయన తెలిపారు. ఈ ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యులు షఫీ ఉల్లా, తిన్నెలపూడి సిద్దయ్య, వైసిపి మహిళా విభాగం మండల అధ్యక్షురాలు అలారి రమణమ్మ, వైసీపీకి చెందిన వాలంటీర్లు, నేలటూరు, ముత్తుకూరు, పంటపాలెం, కృష్ణపట్నం గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో దీనికి రాష్ట్ర కార్యదర్శి బొ మ్మి సురేంద్ర, మండల అధ్యక్ష కార్యదర్శులు రామ్మోహన్ రెడ్డి, మల్లికార్జున యాదవ్, నాయకులు కోదండ

రామయ్య, కొత్తపల్లి రమేష్, ఆలూరు విష్ణువర్ధన్ రావు, అక్కయ్య గారి ఏడుకొండలు, ఎల్లం గారి చిన్న రమణయ్య, ముని రెడ్డి, బొని గర్ల శ్రీనివాసులు, నక్క మోహన్ రావు, పైనాపురం రమేష్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాబు షిరిడి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని మండల కేంద్రంలో నిర్వహించారు.

అభివృద్ధి కార్యక్రమాల్లో విపిఆర్, మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు పార్లమెంట్ వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థి, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గం టి.పి గూడూరు మండలం మాచర్లవారిపాలెంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ముందుగా గ్రామానికి చేరుకున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి , మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సమీపంలోని ఎన్.డి.ఆర్ ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. నాడు-నేడు కింద కళాశాలలో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ నాయుడు కేశవరెడ్డి కళాశాలలో ఐటీఐ కళాశాల ఏర్పాటుకు మ్యాచింగ్ గ్రాంట్ 2 కోట్ల 10 లక్షలను ప్రభుత్వం నుంచి విడుదల చేయించాలని వారికి విన్నవించారు. అనంతరం గ్రామానికి చేరుకున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మంత్రి .. ఎంపీ ల్యాడ్స్ కింద కోటి రూపాయలతో 2 కి.మీ. మేర నిర్మించిన రహదారులను ప్రారంభించారు. అనంతరం గ్రామంలో 50 లక్షలతో వాటర్ ట్యాంక్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. దాంతోపాటు గ్రామంలో శ్మశానం ప్రహారీ గోడను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పెద్ద పీట వేస్తున్నారు. ఇప్పటికే ఈ నియోజకవర్గం అనేక రకాలుగా అభివృద్ధి చెందింది అంటే అందుకు మంత్రిగారే కారణమన్నారు. గ్రామ స్వరాజ్యానికి ఇదే కదా అసలైన నిర్వచనం. సంక్షేమం కొనసాగాలన్నా, అభివృద్ధి జరగాలన్నా మళ్లీ సీఎంగా జగన్మోహన్ రెడ్డి గారే రావాలి. ఈ నియోజకవర్గం ఇంకా అభివృద్ధి చెందాలంటే తప్పకుండా కాకాని గోవర్ధన్ రెడ్డినే మళ్ళీ ఎంఎల్‌ఏ గా గెలిపించుకోవాలన్నారు. అనంతరం పలువులు యువకులు పార్టీలో చేశారు. అనంతరం గ్రామ మహిళలకు గ్యాస్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ చిల్లకూరు సుధీర్‌రెడ్డి, వెంకట నరేష్‌రెడ్డి, నాయుడు కేశవరెడ్డి, ఎంపీపీ కల్పలత, జడ్పీటీసీ శేషమ్మ, నీలమ్మ, కన్వీనర్ శంకరయ్య, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కట్టుబడిపల్లిలో జనసేన గడప గడపలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ ప్రచారం

విశాలాంధ్ర-నెల్లూరు: సైదాపురం మండలం లోని దే వరవేమూరు పంచాయతీ లోని కట్టుబడిపల్లి గ్రామంలో జన సేన వెంకటగిరి సమన్వయకర్త గూడూరు వెంకటేశ్వర్లు అధ్వర్యంలో మునగాల పవన్ నాయకత్వంలో జనంలోకి జన సేన కార్యక్రమంలో గడప గడప కు వెళ్ళి జన సేన పార్టీ సిద్ధాంతాలను మ్యాని ఫెస్టోను బాబు ష్యూరిటి భవిషత్తు గ్యారంటీ పత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంజి పవన్, మునగాల పెంచల స్వామి,సిద్ది రాజేష్,వేముల మధన్, వేముల మనీష్,కొణిదల బాబురావు,షేక్ మస్తాన్,వేముల రోహిత్, సి ద్ది వెంకటేశ్వర్లు,వేముల మధు,పొన్నపుల నరసయ్య,పొన్న పూల బాలాజీ,వేముల మణి దీప్, పొన్న పూల శ్రీనివాసులు, చింతలపల్లి దర్శి ష్,వేముల వెంకటేశ్వర్లు, రాపూరు జనసే న పార్టీ ఉపాధ్యక్షులు మేకలవేమయ్య తదితరులు పాల్గొన్నారు.

కోడి కత్తి శ్రీనును విడుదల చేయాలి

- విడుదల చేయకపోతే జగనన్న ప్యాలెస్‌ను ముట్టడిస్తాం

- దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి

విశాలాంధ్ర - కావలి : కోడి కత్తి శ్రీనును విడుదల చేయకుంటే జగనన్న ప్యాలెస్ ఎదురుగా ఆందోళన చేస్తామని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. ఆదివారం కావలి పట్టణంలోని బ్రిడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేసి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ కోడి కత్తి శ్రీనును విడుదల చేయాలని వారి కుటుంబానికి రక్షణ కల్పించాలని, దళితుల పక్షపాతి అయితే వెంటనే కోర్టుకు వెళ్ళి సాక్ష్యాం చెప్పాలని డిమాండ్‌తో దర్నా నిర్వహించినట్లు తెలియచేసారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్నికల్లో ఓట్లు కోసం జగనన్న అమాయకుడ్కైన కత్తి శ్రీనును ప్రలోభపరిచి కత్తితో దాడిచేసారని, విమానాశ్రయం వద్ద డ్రామా ఆడి కత్తి శ్రీనును జ్కెలు పాలు చేసారని తెలిపారు. ఆరు సంవత్సరాల నుండి విశాఖ జ్కెలులో మగ్గిపోతున్నారని తెలిపారు. కనీసం బెయిల్ కూడా ఇవ్వడం లేదన్నారు. రాజ్యంగ పరంగా ఆర్టికల్ 22 ప్రకారం బెయిల్ ఇవ్వాల్సి ఉండగా కొన్ని రాజకీయ పరిస్థితుల వలన బెయిల్ రావడం లేదన్నారు. దళితులు అని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రగ్భాలు పలికిన జగన్‌మోహన్‌రెడ్డి శ్రీనివాసులు, అలియస్ కత్తి శ్రీను దళితుడు కాదా? విడుదల కోసం వారి తల్లిదండ్రులు, వారి కుటుంబం విజయవాడలో ఆందోళన చేస్తే పోలీసుల ద్వారా షామియానా పీకివేసి వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించి నిర్బంధించలేదా? అని ప్రశ్నించారు. ఒక మీటింగ్ కూడా దళితులను విజయవాడలో పెట్టుకోనివ్వకుండా చేసి పెట్టుకొన్న దళితులకు 41నోటిస్ ఇచ్చి అరెస్టు చేసారన్నారు. ఒక్క మీటింగ్‌ను కూడా ఏర్పాటు చేయనీయకుండా చేసిన జగన్‌మోహన్‌రెడ్డి దళితులకు ఏమి న్యాయం చేస్తారని ప్రశ్నించారు. దళితుల్కైన 663 మందిపై అత్యాచారాలు, హత్యలు జరిగితే ఏమి పట్టించుకోకుండా అంబేద్కర్‌ను అవమానం చేసారని తెలిపారు. ఉన్నత న్యాయస్థానాలు జోక్యం చేసుకొని ప్రతిపేదవానికి సమాన న్యాయం చేయాలన్నారు. కాబట్టి ముఖ్యమంత్రికి కూడా ఎన్‌బిడబ్ల్యూ వారెంట్ ఇచ్చి కత్తి శ్రీనివాసులు కేసును పరిష్కరించాలని కోరుతున్నామని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా దళితులందరు జగన్ మోహన్‌రెడ్డి ప్యాలెస్ ఎదురుగా ధర్నా చేపడుతామని హెచ్చరిస్తున్నామని తెలిపారు. ఈ ధర్నాలో ఎంఆర్‌పిఎస్ నాయకులు జరుగు మల్లి విజయరత్నం, గిరిజన నాయకుడు చౌటూరి లక్ష్మయ్య, దళిత నాయకుడు ముక్కు మోహన్‌రావు, ఆలూరి బ్రహ్మయ్య, కుందుర్తి లక్ష్మయ్య, వెంకట రత్నం, తదితరులు పాల్గొన్నారు.

లెనిన్ శతవర్ధంతి.. విప్లవ జోహార్లు

విశాలాంధ్రగికందుకూరు రూరల్ : స్థానిక కోటారెడ్డిభవన్‌లో లెనిన్ శత వర్ధంతి కార్యక్రమం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు అధ్యక్షతన జరిగింది. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి బి మాలకొండయ్య మాట్లాడుతూ మార్క్సిజాన్ని రష్యాకు అన్వయించి, 1917 అక్టోబర్ మహావిప్లవాన్ని విజయపథాన నడిపిన సారథి, శ్రామికవర్గ ప్రప్రథమ రాజ్యం రష్యాలో సోషలిస్టు వ్యవస్థ వ్యవస్థాపకులు, యూనియన్ ఆఫ్ సోవియట్ సోషలిస్ట్ రిపబ్లిక్స్ (యు.ఎస్.ఎస్.ఆర్.) రూపశిల్పి, నూతన సమాజ నిర్మాణానికి పునాదులు వేసిన 20వ శతాబ్దం అరుదైన మేధావి, సిద్ధాంతకర్త, ప్రపంచ మానవాళి చరిత్ర గతిని మార్చిన అమరజీవి వి.ఐ.లెనిన్ (వ్లదిమీర్ ఇలిచ్ ఉల్యనోవ్) శతవర్ధంతి ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నామని అన్నారు. బి వెంకటేశ్వర్లు (బివి) మాట్లాడుతూ లెనిన్ నాయకత్వంలో విజయం సాధించిన అక్టోబర్ మహావిప్లవం, ప్రప్రథమ సోషలిస్టు దేశం రష్యాలో సోషలిస్టు సమాజ నిర్మాణం, ప్రపంచంలో విప్లవోద్యమాలకు, స్వాతంత్ర్యోద్యమాలకు స్ఫూర్తిని, మహోత్తేజాన్ని కలిగించి, నూతన వరవడిని సృష్టించి, విజయపథాన నడిపింది అన్నారు. జాషువా సాంస్కృతిక ఐక్యవేదిక నాయకులు ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ లెనిన్ మహోపాధ్యాయ నడిపిన ఉద్యమాలు మనకు స్ఫూర్తిదాయకమని ప్రపంచ వ్యాప్తంగా మార్క్స్ సిద్ధాంతం వ్యాప్తి చెందానికి ఆధ్యుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై ఆనంద్ మోహన్, బౌద్ధ దమ్మ నాయకులు గాంధ్ల హరిప్రసాద్, చనమాల కోటేశ్వరరావు, సిపిఐ నాయకులు ఎస్.కె హుస్సేన్, ఆదినారాయణ, బాల బ్రహ్మచారి, కోటేశ్వరరావు, లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, ఉప్పుటూరు మాధవ రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో కోటి హనుమాన్ చాలీసా పారాయణం

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ :కోటి హనుమాన్ చాలీసా పారాయణ యజ్ఞం లో భాగంగా 86 వ వారం ఆదివారం ఉదయం కందుకూరు లో ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల లో ఏకాదశ హనుమాన్ చాలీసా పారాయణము, మణీ దీప వర్ణన 9 సార్లు పారాయణం జరిగింది. కంచర్ల రామయ్య, ధనలక్ష్మి, దంపతులు కార్యక్రమంలో పాల్గొని పంచామృత అభిషేకం పూజలు సీతా రామ లక్ష్మణ సహిత ఆంజనేయస్వామి వారి కి స్పటిక నందీశ్వర, శివ లింగం కు,శ్రీచక్ర అధిష్టాన దేవత కు నిర్వహించారు,గురుస్వామి హనుమత్ ప్రసాద్ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చక్కా కేశవ, జయరామ్, జెపి స్వామి, పెద్దా రావు గురుస్వామి, శ్రీ రామ భక్త భవిష్యత్ బ్రహ్మ శ్రీ పంచముఖ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం ట్రస్ట్ అధ్యక్షుడు ఆలూరి వెంకట హనుమంతరావు,250 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అయోధ్య ప్రతిష్ట నేపద్యం లో శ్రీరామ నామం ఒకొక్కరు 108 సార్లు శ్రీరామ రామ రామ అని జపం చేశారు. శరత్ రెడ్డి నిర్మించిన శివ లింగం ఆకారం మండపం అందరినీ అలరించింది. అందరూ కలిసి చేసిన శ్రీరామనామ జపం 27.000 అయోధ్య శ్రీ రామునికి సమర్పించడం జరుగుతుందని ట్రస్ట్ అధ్యక్షుడు హనుమంతరావు తెలిపారు. భవానీ బృందం చేసిన మణీ దీప వర్ణన పారాయణం అందరినీ అలరించింది. భక్తులకు కళాశాల యాజమాన్యం స్వామీ వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

దత్తాత్రేయ సేవలో రామయ్య ఫౌండేషన్ అధ్యక్షురాలు ఉన్నం నళినీ దేవి

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: రామయ్య ఫౌండేషన్ అధ్యక్షురాలు ఉన్నం నళినీ దేవి వోలేటివారి పాలెం టీడీపీ మండల ప్రెసిడెంట్ మాదాల లక్ష్మి నర్సింహాని ,లింగ సముద్రం మండలం మొగిలిచర్ల గ్రామం తెలుగు దేశం మండల ప్రెసిడెంట్ వేముల గోపాల రావుని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం దత్తాత్రేయ స్వామిని దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్నారు.

వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

కందుకూరు నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక విద్యుత్ ఛార్జీలు, నిత్యవసర వస్తువులు పెరుగుదలతో సామాన్య ప్రజానీకం బతికే పరిస్థితి లేదన్నారు. టిడిపి ఐదేళ్లపాటు పరిపాలించినా పైసా కూడా కరెంటు చార్జీలు పెంచలేదని, వైసిపి అధికారంలోకి వచ్చాక 200 యూనిట్లు కరెంటు ఉచితం అన్నారేకానీ ఏ ఒక్కరికి ఇవ్వలేదని అన్నారు. విమర్శించారు. రాష్ట్రంలో వైసీపీ నేతల ఇసుక, మట్టి దోపిడీలు ఎక్కువయ్యాయని, రాష్ట్రంలో పేదలను బెదిరించి వారి భూములు కబ్జా చేయడంలో వైసీపీ నేతలు ముందుంటున్నారని నాగేశ్వరరావు విమర్శించారు. మద్యపాన నిషేధం చేశాకే ఓటు అడుగుతానని చెప్పిన జగన్ రెడ్డి, వైసిపి ప్రభుత్వం వచ్చాక నాసిరకం మద్యం తెచ్చి మందు బాబులను కూడా మోసం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నాణ్యమైన మద్యం సరఫరా చేసామని , కానీ జగన్ రెడ్డి తన సొంత ఆదాయం కోసం తన సొంత కంపెనీ ద్వారా నాసిరకం మద్యం తయారు చేసి ప్రజల ప్రాణాలతో చెల గాటమాడుతున్నాడనినాగేశ్వరరావువిమర్శించారు. వైసీపీ పాలనలో నష్టపోయింది బడుగు బలహీన వర్గాలే. వైసీపీ నేతల వేధింపులతో ఎస్సీలు ఆత్మహత్య చేసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాల కోసం ఏర్పాటు చేసిన కార్పొరేషన్ రద్దుచేసి, ప్రజలను మభ్యపరచ డానికి బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ పేరుతో వారిని మభ్య పెట్టే ప్రయ త్నం చేస్తున్నారని విమర్శించారుదేశంలోనే చెత్త పై పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. ఈ ప్రభుత్వం రైతుల కోసం తెచ్చిన భూ రక్షణ చట్టం అమల్లోకి వస్తే రైతుల భూములు కబ్జా కోర్ల చేతల్లో వెళ్తాయి.టిడిపి వచ్చాక ఈ భూ రక్షణ చట్టాన్ని రద్దు చేస్తామని తెలి పారు.తన సొంత ఇంట్లో తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని వారు రాష్ట్ర ప్రజ లకు ఏం న్యాయం చేస్తారని, విలువ లేని వ్యక్తులు రాజకీయాలకు అనర్హులని, నీతి నిజాయితీతో రాజకీయాలు చేసే వ్యక్తులు రాజకీయాలకు వచ్చి ప్రజా సేవ చేయాలని వ్యాఖ్యానించారు. గత టీడీపీ హాయంలో సంక్రాంతి కానుక, క్రిస్మస్ గిఫ్ట్, రంజాన్ తోఫాలతో పేద ప్రజలు పండుగను జరుపుకునే వారని, వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పండుగ కానుకలు రద్దుచేసి పేద వారి ఇంట పండగ వాతావరణం లేకుండా చేశారని, రానున్న ఎన్నికల్లో పేదల ఆకలి తీర్చే చంద్రబాబును గెలిపించు కోవాల్సిన అవసరం ఉందన్నారు.వైసీపీ ప్రభుత్వం వచ్చాక ప్రజల ఆదాయం పెరగలేదు. నిరు ద్యోగుల సంఖ్య పెరిగి ఉపాధి కోసం బయటకు వెళ్లి బతకాల్సిన పరిస్థితి వచ్చిందనిఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక మినీ మేనిఫెస్టో చెప్పిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం ఖాయమన్నారు. మహిళలు, యువత, రైతులు అన్ని విధాలుగా మేలు జరిగేలా పథకాల అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-జలదంకి: గట్టుపల్లి పంచాయతీలోని చింతలపాలెం గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి ఉపసర్పంచ్ గుమ్మలంపాటి సుబ్బారావు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మాట్లాడుతూ వైసిపి పాలనలోనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఉదయగిరి నియోజకవర్గం ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి గెలుపుతోనే ఉదయగిరి నియోజకవర్గంలో పాటు జలదంకి మండలం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి కి అండగా నిలవాలని పంచాయతీ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుమలంపాటి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యవారిపల్లిలో అయోధ్య అక్షింతలు పంపిణీ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: అయోధ్య రామయ్య మందిరము నుంచి ప్రతి గ్రామానికి పంపించినటువంటి అక్షింతలను అయ్యవారి పల్లి లో సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రతి గడపకు పంపిణీ కార్యక్రమం అయ్యవారిపల్లి రామ మందిరం ట్రస్టు ద్వారా పంపిణీ చేశారు.ఈ అక్షింతలను ఈనెల 22న బాల రాముడు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం పూర్తి అయిన తర్వాత ప్రతి ఒక్కరూ ఈ అక్షింతలను ఎవరికి వారే వారి తలపై వేసుకొని ఆశీర్వదించుకోవాలన్నారు. అలాగే ప్రతి గడపకు ప్రతి ఐదు దీప విధులను వెలిగించి రెండు దీపాలను దేవుని పటాల దగ్గర రెండు దీపాలను గుమ్మం దగ్గర ఒక దీపం తులసి వనం ఉంటే తులసివనం దగ్గర ఉంచుకోవాలని ట్రస్టు సభ్యులు కోరారు.

మహాలక్ష్మి అమ్మవారి ఆలయ సంప్రోక్షణ

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ :స్థానిక 48వ డివిజన్ కోటమిట్ట ప్రాంతంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఆలయ సంప్రోక్షణ కార్యక్రమాన్ని ఆదివారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు స్వచ్ఛ తీర్థ అభియాన్ పేరుతో నిర్వహించే సంప్రోక్షణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. నేడు శ్రీరామ జన్మభూమి అయోధ్యలోని, శ్రీరామ మందిర బాల రాముని విగ్రహ ప్రతిష్ట ప్రారంభోత్సవ సందర్భంగా, స్వచ్ఛ తీర్థ అభియాన్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించాలని నరేంద్ర మోడీ పిలుపునిచ్చినట్లు సమాచారం. అందులో భాగంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ సింగ్ ఆధ్వర్యంలో స్థానిక కోటమిట్ట శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ సంప్రోక్షణ నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ సింగ్ మాట్లాడుతూ నేడు అయోధ్యలో శ్రీరామ మందిర బాల రాముని విగ్రహ ప్రతిష్ట ప్రారంభోత్సవం, కన్నుల పండుగగా ఆ ఆలయ ట్రస్ట్ నిర్వహిస్తున్నారని తెలిపారు. తాము ప్రతిష్ట ప్రారంభోత్సవ సందర్భంగా అనేక దైవ కార్యాలను స్థానిక శ్రీ మహాలక్ష్మి దేవస్థానం, పాత మున్సిపల్ ఆఫీస్ సమీపంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద నిర్వహించనున్నామని అన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. సుమారు 1000 మందికి అన్న ప్రసాద వితరణ చేయనున్నామని తెలిపారు. అలాగే పలు సాంస్కృతి కార్యక్రమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షులు ఎస్.వంశీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహించుకోవాలని, అలాగే అన్న ప్రసాదాలను స్వీకరించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా అమ్మవారి దేవస్థానం వద్ద అయోధ్య రామ మందిరంలో, బాల రాముని విగ్రహ ప్రతిష్టను భక్తులు కనులారా వీక్షించేందుకు, పెద్ద ఎల్ఈడి స్క్రీన్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ఈ స్క్రీన్ ద్వారా లైవ్ కార్యక్రమ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని కనులారా వీక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అలిమేలు శ్రీను, డి.నాగేంద్ర, కార్తీక్, పెంచలయ్య, రాజశేఖర్, ముకేశ్, అమిత్, మహేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

– తెలుగుదేశం నాయకులు కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర – కావలి : యువత క్రీడల్లో రాణించాలని, జాతీయ స్థాయిలో రాణించి కావలి పట్టణానికి గుర్తింపు తీసుకురావాలని కావలి తెలుగుదేశం నాయకులు కావ్య కృష్ణారెడ్డి క్రీడాకారులకు పిలుపునిచ్చారు. గత వారం రోజులుగా కావలి పట్టణంలో ఇందిరానగర్ యువత ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కావ్య కృష్ణారెడ్డి ని ఘనంగా సత్కరించారు. మొదటి బహుమతి రూ.30 వేలు కెసిపిడి లెవెన్స్, రెండవ బహుమతి రూ.20 వేలు లెవెన్ బుల్స్, మూడవ బహుమతి రూ.10 వేలు కెకెఆర్ లెవెన్స్, నాల్గవ బహుమతి రూ.5 వేలు లెవెన్ కింగ్స్ టీమ్స్ గెలుపొందాయి. టీమ్ మెంబెర్స్‌కు కావ్య క్రిష్ణారెడ్డి నగదు బహుమతులను, షీల్డ్స్ అందజేశారు. అనంతరం క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని తెలిపారు. క్రీడాకారులు ఎలాంటి సమస్యలు అయినా సులువుగా అదిగమించగలరని, అలాంటి శక్తి క్రీడలతో కలుగుతుందని ఆయన అన్నారు. మంచి శిక్షణ పొంది క్రీడాకారులుగా రాణించి రాష్ట్రానికి, దేశానికి, కావలి పట్టణానికి పేరు తీసుకురావాలన్నారు. రాబోయే ప్రభుత్వంలో కావలి పట్టణంలో ఒక మంచి గ్రౌండ్ ఏర్పాటుకు సహకారం అందిస్తానని అన్నారు.

రాజ్యసభ సభ్యున్ని కలిసిన బీసీ నేత బొట్ల రామారావు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : రాజ్యసభ సభ్యులు నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ విభాగం జోన్ 5 ఇన్చార్జి బొట్ల రామారావు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఆదివాసీల సైకిల్‌యాత్రను జెండా ఊపి ప్రారంభించిన విపిఆర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు వైసీపీ ఎంపీ అభ్యర్థి, జిల్లా పార్టీ అధ్యక్షులు, రాజ్య సభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి.. ఆదివాసీల సైకిల్ యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. ఈ నేపథ్యంలో శ్రీశైలం నుంచి కన్యాకుమారికి చేపట్టిన సైకిల్ యాత్ర నెల్లూరు పట్టణానికి చేరుకున్న ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆయన నివాసంలో సైకిల్ యాత్రికులు కలుసుకున్నారు. ఈ సందర్భంగా యాత్ర విశేషాలను నిర్వాహకులు వంశీధర్‌ని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆదివాసీల సైకిల్‌యాత్ర అయోధ్యకు చేరుకుంటుందన్నారు. ఈ యాత్ర ద్వారా ఆరోగ్యకరమైన చిన్నారులను తయారు చేయడమే తమ ఉద్దేశమని చెప్పారు. ప్రతి ఒక్కరూ క్షేమంగా యాత్రను చేపట్టాలని వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. యాత్ర దిగ్విజయంగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా వారికి ఆర్థిక సహాయం చేశారు. చిన్నారులతో కొద్దిసేపు ముచ్చటించారు. అనంతరం జెండా ఊపి సైకిల్ యాత్రను ప్రారంభించారు.

ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు.. మేకపాటి

విశాలాంధ్ర-ఉదయగిరి: రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిన తర్వాత ప్రభుత్వ పరిపాలన ప్రజల ముంగిటకు సులువుగా చేరుతుందని నియోజకవర్గం సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. కృష్ణంపల్లి సచివాలయ విలేజ్ క్లినిక్ రైతు భరోసా కార్యాలయాల ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీల ప్రకారం సచివాలయం ఏర్పాటు ప్రజలకు ప్రభుత్వం మరింత దగ్గర చేశారని అన్నారు అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి వాలంటీర్ సచివాలయం ద్వారా అందిస్తున్నారని అన్నారు. గతంలో ఓ వితంతు పెన్షన్ కావాలన్నా జన్మభూమి కమిటీల చుట్టూ ప్రదర్శన చేయాల్సి వచ్చేదని అదే విధంగా ఒక విద్యార్థికి సర్టిఫికెట్ కావాలి నాకు కూడా ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ ప్రదక్షిణ చేయాల్సివచ్చేదన్నారు అలాంటిదేమీ లేకుండా మీ ప్రాంత వాలంటీర్ ద్వారా అర్జీ ఇస్తే చాలు ప్రభుత్వ అన్ని సేవలు మీ ముంగుట చేరుతాయని అన్నారు. వాలంటరీ ద్వారా వృద్ధాప్య వితంతు వికలాంగ పెన్షన్లు ప్రతినెల 1వ తేదీ మీ ఇంటికి పంపిస్తున్న ఏకైక నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ఏదో ఒక రూపంలో సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. అదేవిధంగా రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. కార్యకర్తలు నాయకులు కలిసికట్టుగా సైనికుల్లాగా పని చేయాలని పిలుపునిచ్చారు. మొదటిగా గ్రామంలో గడపగడప కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ లబ్ధిదారులకు బోచార్యులు అందజేశారు గ్రామంలో నిలకొన్న సమస్యలను నియోజకవర్గం సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు మేకపాటికి ఘన స్వాగతం కృష్ణం పల్లి గ్రామంలో గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన మేకపాటి రాజగోపాల్ రెడ్డికి గ్రామ సర్పంచ్ అక్కి ప్రమీల రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున గజమాలలతో పూలతో స్వాగతం పలికారు ఈ కార్యక్రమానికి హాల్లో పడి సర్పంచ్ తిరుపతిరెడ్డి కృష్ణంపల్లి సర్పంచ్ అక్కి ప్రమీల అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు ముడి రామాంజనేయులు మండలం కన్వీనర్ గానుకుంటపల్లి ఓబుల్ రెడ్డి సీఎం జడ్పీ కౌశల్ నెంబర్ షేక్ గాజుల తాజుద్దీన్ మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి సొసైటీ అధ్యక్షులు కల్లూరు రమణారెడ్డి సొసైటీ మాజీ అధ్యక్షులు మూలే వినయ్ రెడ్డి గణపం బాలకృష్ణారెడ్డి సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీబీసీ ఛైర్మన్ సాయి కృష్ణ యాచేంద్రని పరామర్శించిన విపిఆర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీజిల్లా అధ్యక్షులు, నెల్లూరు ఎంపీ అభ్యర్థి, రాజ్య సభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎస్వీబీసీ ఛైర్మన్, వెంకటగిరి రాజులు సాయి కృష్ణ యాచేంద్రని ఆదివారం పరామర్శించారు. ఈనేపథ్యంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వెంకటగిరికి వెళ్లి సాయి కృష్ణ యాచేంద్రని పరామర్శించారు. ఆయన యోగక్షేమాలు తెలుసుకుని ఆరోగ్య వివరాలపై ఆరాతీశారు. యాచేంద్రకి భగవంతుడి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. విపిఆర్ వెంటపార్టీ జిలా ట్రెజరర్ కాటంరెడ్డి రవీంద్రరెడ్డి, వైసీపీ నాయకులు తదితరులు ఉన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మేకపాటి

విశాలాంధ్ర-ఉదయగిరి : మండల పరిధిలోని కృష్ణం పల్లి గ్రామ సచివాలయ ఆవరణంలో విశాలాంధ్ర క్యాలెండర్ ను నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ విశాలాంధ్ర దినపత్రిక స్వతంత్ర కాలం నుంచి ప్రజా సమస్యల కోసం రాజులేని పోరాటం చేసిందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మధ్య వారిదల నిలబడి ఎన్నో సమస్యలు పరిష్కారం చేసిందని నిష్పక్ష వార్తలు రాయడం ఆ పత్రిక నైజమన్నారు కార్యక్రమంలో కృష్ణంపల్లి గ్రామ సర్పంచ్ అక్కి ప్రమీల జడ్పిటిసి మూడు రామాంజనేయులు సొసైటీ అధ్యక్షులు కల్లూరు రమణారెడ్డి జెడ్పి కోషన్స్ సభ్యులు షేక్ గాజుల తాజుద్దీన్ మాజీ మండల అధ్యక్షులు చేజర్ల సుబ్బారెడ్డి మాజీ సొసైటీ అధ్యక్షులు మూలే వినయ్ రెడ్డి ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు

గొట్టిపాటి కొండప నాయుడు క్రికెట్ టోర్నమెంట్..కాకర్ల ట్రస్ట్ చేయూత

విశాలాంధ్ర-జలదంకి:మండలంలోని గట్టుపల్లి పంచాయతీ పరిధిలో చింతలపాలెం గ్రామంలో గొట్టిపాటి కొండప నాయుడు క్రికెట్ టోర్నమెంట్ చింతలపాలెం యువత ఆధ్వర్యంలో జరిగింది. ఈనెల 13 న మొదలైన టోర్నమెంట్ ఆదివారంతో పూర్తయింది. మొత్తం 22 టీంలు తమ ప్రతిభను కనుపర్చగా మొదటి స్థానంలో తాళ్లపాలెం యూత్ నిలిచింది. వీరికి మొదటి బహుమతి కాకర్ల ట్రస్ట్ ఆధ్వర్యంలో 20 వేల నగదును తలపనేని మధుసూదన్, కొల్ల రాధాకృష్ణ, ప్రసాదుల చేతుల మీదగా అందజేశారు. చింతలపాలెం చీతాస్ రెండవ స్థానంలో విజేతలగా నిలువగా అమర్నాథ్ చంద్రమోహన్ నవీన్‌ల సహకారంతో పదివేల నగదును బహుమతిగా అందించారు. ఉత్తమ బ్యాట్స్మెన్ గా శ్రీధర్ బౌలర్గా వంశీలు నిలిచారు. వీరికి విజయ్ సహకారంతో కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న తలపనేని మధుసూదన్ మాట్లాడుతూ గెలుపు ఓటమి సహజమేనని యువత ఓటమికి కృంగిపోకూడదని ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనాలన్నారు. యువతను ప్రోత్సహిస్తున్న కాకర్ల ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ ను అభినందించారు. నియోజకవర్గంలో కాకర్ల ట్రస్టు చేస్తున్న సేవలను కొనియాడారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన యువత అందరికీ ఆదర్శంగా నిలిచిందని వారిని ప్రత్యేకంగా అభినందించారు. కొల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ కాకర్ల ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ ఎమ్మెల్యేగా గెలుపొందిన వెంటనే చింతలపాలెంలో రెండు ఎకరాలను కేటాయించి యువత క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనేందుకు కృషి చేస్తామన్నారు. గొట్టిపాటి నవీన్ మాట్లాడుతూ టోర్నమెంట్ నిర్వహించడానికి సహాయ సహకారాలు అందించిన కాకర్ల ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్, విజయ్, కళ్యాణ్, వెంకటేష్, వెంగళరావు,ప్రతాప్, అనంత్, మురళీకృష్ణ,క్రాంతి, విద్యాసాగర్,కొండలరావు, శ్రీహరిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకర్ల ట్రస్టు సభ్యులు దివి శ్రీనివాసులు, టోర్నమెంట్ ఆర్గ నైజర్లు వల్లూరు వెంకీ, కృష్ణ సాయి, మురళి, అంబటి తేజ, వంశీ గ్రామ యువత పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా ఏకాదశి పూజలు

విశాలాంధ్ర -మనుబోలు : మనుబోలు మండలి వెలిచి ఉన్న విష్ణు దేవాలయంలో ఆదివారం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని అంగరంగ వైభవంగా పూజల నిర్వహించడంతోపాటు అన్నదాన కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించారు. ఆలయ అర్చకులు హనుమాన్ చార్యులు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామికి వేకువజామున పంచామృతాభిషేకములు, చందనాభిషేకలను వేదమంత్రాలతో సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు. అనంతరం స్వామివార్లను నూతన పట్టు వస్త్రాలతో పూలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. మధ్యాహ్నం భారీ ఎత్తున భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బొమ్మిరెడ్డి శంకర్ రెడ్డి, అనుసూయమ్మ, దంపతులతో పాటు వారి కుమారులు బొమ్మిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, జానకమ్మలు ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఉభయ దాతలను హనుమాచార్యులు కండువా కప్పి మర్యాదలు చేశారు.